# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 23 ఏప్రిల్, 2026 | పేజీలు :08


# కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలి

### క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ విసికి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూసేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అటవీ శాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఫారెస్ట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సుడా చైర్మన్

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు, ఎలబోతారం, చామన్‌పల్లి, బహదూర్‌ఖాన్ పేట, దుబ్బపల్లి, చర్ల భూత్కూరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని తెలిపారు. గత వారం రోజులుగా వస్తుందని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వెంటనే తూకం ప్రారంభించి మిల్లులకు ధాన్యం తరలించే వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమాలలో ఏపిఎం రామ్మోహన్, పిఏసిఎస్ సిఈవో రమేష్, సిసిలు రాజేశం, కృష్ణ, అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు సాయిల్ల శ్రావణి, తప్పట్ల రాజు, బోగొండ అయిలయ్య, గుర్రం సంధ్య తిరుపతిరెడ్డి, మోతె ప్రశాంత్ రెడ్డి, కూర నరేష్ రెడ్డి, సుద్దాల కమలాకర్, బొద్దుల విజయలక్ష్మి లక్ష్మణ్ తదితరులున్నారు.





# బస్సులన్నీ డిపోకే పరిమితం

### ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదు

### ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు..

### పోలీసుల రక్షణతో ప్రైవేటు బస్సులను నడిపిస్తున్న వైనం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ఆర్టీసి సంస్థను నమ్ముకున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు బుధవారం తెలంగాణ వ్యాప్తంగా మొదలైన ఆర్టీసి సమ్మె మంచిర్యాల ఆర్టీసి డిపో పరిధిలో కూడా విజయవంతంగా ప్రారంభమైంది. తెల్లవారు జాము నుండి మంచిర్యాల డిపో నుండి ఒక్క బస్సు కూడా బయటకు వెళ్ళక కార్మికులంతా సమ్మెలో పాల్గోనడంతో బస్సులన్ని డిపోకే పరిమితం అయ్యాయి. సమ్మె కారణంగా మంచిర్యాల డిపోకు 148 బస్సులు నడవకపోవడంతో 468 మంది కార్మికులు విధులు బహిష్కరించి నిరసనలో పాల్గొన్నారు. ఉదయం డిపో ఎదుట కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆర్టీసి కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు ఆందోళన చేపట్టారు. డిపో పరిధిలోని అద్దె బస్సులను నడిపిస్తుండటంతో కార్మికులు అడ్డుకున్నారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా పోలీసులు రంగప్రవేశం చేసి బస్టాండ్‌లో అద్దె బస్సులను నడిపించడానికి బందోబస్తు చేసి ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. కాగా ఆర్టీసి సమ్మె వల్ల ప్రయాణికులు ఇబ్బందులు కలగకుండా ప్రైవేటు బస్సులను నడిపిస్తున్నామని ఇందుకోసం తాత్కాలిక పద్ధతిలో డ్రైవర్లు, కండక్టర్లను నియమించనున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. కండక్టర్ పోస్టుకు పదవ తరగతి, ఆదార్‌కార్డు, డ్రైవర్ పోస్టుకు హెవీ లైసెన్స్ కలిగి ఉన్న ఆసక్తి గల అభ్యర్థులను ఎంపిక చేసుకుని బస్సులను నడిపించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తున్న కార్మికులు మాత్రం ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. గతంలో కేసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఆర్టీసి ప్రభుత్వంలో తరువాయి 2లో..

# అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి-శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యం



### మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేబడుతున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని 39వ వార్డులో పోషణ పఖ్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించగా కార్యక్రమానికి చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి, చిన్నారులకు తరువాయి 2లో..




కెజిబివి స్పెషల్ ఆఫీసర్ స్వప్న

## దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 2026–27 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మే 7 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదా యం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదా యం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను మే 07 లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి మే 14న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9502 664044, 9959914511 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి-శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల నుండి ప్రాథమిక పాఠశాలలకు వెళ్లే చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించి, వారికి అభినందనలు తెలిపారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు తల్లిశిశు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకోవడం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన టీకాలు వేయించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సహాయాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాదిగా నిలుస్తున్నాయని, అంగన్వాడీ నుండి పాఠశాలకు వెళ్లే దశ చిన్నారుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో CDPO మమత, సూపర్వైజర్ నిర్మలా,అంగన్వాడీ టీచర్ అరుణ, ఆర్.పి జయశ్రీ, వాణి, అంగన్వాడీ సిబ్బంది, ANM, ఆశ కార్యకర్త, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లిదండ్రులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బస్సులన్నీ డిపోకే పరిమితం

(మొదటి పేజీ తరువాయి)

విలీనం చేస్తామని చెప్పి మరిచిపోయారని ఇదే విషయంతో పాటు కార్మికుల అన్ని డిమాండ్లను పరిష్కరించి ఆదుకుంటామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. రెండున్నర సంవత్సరాలు గడిచిని ఇప్పటి వరకు ఆర్టీసి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము 42 రోజుల కిందటే సమ్మె నోటీసు ఇచ్చి 32 సమస్యలను పరిష్కరించాలని కోరామని కానీ ఇంత వరకు దానిపై చర్చ చేయకుండా హడావుడిగా రెండు రోజుల నుండి కమిటి పేరిట కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించే వరకు తమ సమ్మె ఆగదని హెచ్చరించారు.

**ఆర్టీసి సమ్మెను సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు వాహనాలు**

ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం తెల్లవారు జాము నుండి సమ్మె చేపట్టడంతో సందెట్లో సడేమియా అన్న చందంగా ప్రైవేటు వాహనాల యజమానులు ప్రయాణికుల నుండి సొమ్ము చేసుకునే పనిలో పడ్డారు. మంచిర్యాల ఆర్టీసి డిపో నుండి ప్రతీరోజు తెల్లవారు ఐదు



గంటల నుండి 9 గంటల వరకు హైదరాబాద్, కరీంనగర్ లాంటి నగరాలకు వివిధ అవసరాల నిమిత్తం పెద్ద ఎత్తున దాదాపు ఆరు నుండి 10 బస్సులలో ప్రయాణికులు వెళ్తుంటారు. ఈ సమయంలో సమ్మె కారణంగా బస్సులన్ని డిపోలోనే ఉండిపోవడంతో బస్టాండ్ ముందు దాదాపు 30 వరకు ప్రైవేటు వాహనాలు కార్లు ప్రయాణికుల కోసం క్యూ కట్టాయి. మంచిర్యాల నుండి హైదరాబాద్‌కు సుమారు ఆరు వందల రూపాయలు చార్జి ఉండగా ప్రైవేటు వాహనాలు ఆర్టీసి సమ్మెను అవకాశంగా తీసుకుని 700 నుండి 800 రూపాయలు చార్జి చేస్తు అత్యవసరం ఉన్న ప్రయాణికులు అవసరాలకు తగినట్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఆర్టీసి సమ్మె వల్ల తప్పని పరిస్థితుల్లో కొంత మంది అవసరాల నిమిత్తం ప్రయాణికులు ఈ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురైంది.

# గ్యాస్ కొరతతో హోటళ్ళలో కట్టెలపొయ్యి దిక్కు

### కమర్షియల్ గ్యాస్ కష్టాలలో హోటళ్ళ యజమానులు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** గ్యాస్ కష్టాలు మంచిర్యాలలోని చాలా మంది హోటళ్ళ యజమానులకు తంటాలు తెచ్చిపెట్టింది. అమెరికా, ఇరాన్ యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటి నుండి మన దేశంలో గృహవసరాలకు మినహా వ్యాపార సంస్థలకు ఇచ్చే కమర్షియల్ గ్యాస్ కొరత వల్ల చాలా హోటళ్ళు మూసుకునే పరిస్థితి ఎదురవుతుంది. కొంత మంది గ్యాస్ కష్టాల నుండి బయటపడటానికి తమ హోటళ్ళలో ఆరుబయటే కట్టెల పొయ్యి ఏర్పాటు చేసుకుని రోజుకు సరిపడా వంట వండేసుకునే పనిలో పడ్డారు. గత పదిహేను రోజుల నుండి యుద్ధం ఆగినట్లు కనిపిస్తున్నప్పటికి మళ్ళీ యుద్ధ మేఘాలు అలుముకోవడంతో మనదేశంలో గ్యాస్ కష్టాలు మాత్రం తీరడం లేదు. గతంలో ప్రతి నెలకు ఒక సిలిండర్ ఇండ్లకు వచ్చే అవకాశం ఉండగా ఇప్పుడ అది 45 రోజులకు ఒకసారి ప్రభుత్వం చేసిన విషయం తెలిసిందే. ఇక నాన్ డొమెస్టిక్ గ్యాస్ వినియోగదారులు ఎప్పుడు కావాలంటే అప్పుడు గ్యాస్ వినియోగదారులకు డీలర్లు సరఫరా చేసే వారు. కానీ పరిస్థితుల కారణంగా ఇప్పుడు ఆ కోటాను చాలా వరకు తగ్గించేయడంతో కష్టమర్ల డిమాండ్‌కు అనుగుణంగా చిన్న, పెద్ద హోటళ్ళకు గ్యాస్ అందుబాటులోకి రావడం లేదు. దీంతో ఉన్న వ్యాపారాలు మూసుకోలేక కొనసాగించలేక నానా ఇబ్బందుకు పడుతున్నారు హోటళ్ళ యజమానులు. దీనికి తోడు తప్పని పరిస్థితులు, పెళ్ళిళ్ళు, వివిధ శుభకార్యాల సీజన్ కావడంతో క్యాటరింగ్ చేసుకునే వారు. చిన్న చిన్న హోటళ్ళ యజమానులు డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్ అనే తేడా లేకుండా బ్లాకులో గ్యాస్‌ను కొనుగోలు చేసుకుంటున్నారు. కొన్ని హోటళ్ళు అయితే గ్యాస్ కొరతను బూచిగా చూపించి టిఫిన్, టి, భోజనం రేట్లు పెంచేశారు. తమపై పడుతున్న గ్యాస్ భారం వినియోగదారులపైనే వేయడం తప్ప మరో మార్గం లేదని బాహాటంగానే హోటళ్ళ యజమానులు చెప్పుకొస్తున్నారు. ఇక తప్పని పరిస్థితుల్లో చాలా హోటళ్ళు మాత్రం తెల్లవారు నుండి తమ హోటళ్ళ ముందే కట్టెలను తెప్పించుకుని ఏ రోజుకు కావాల్సిన ఆహార పదార్థాలను అరోజు ఉదయమే వండించుకుని వ్యాపారం చేయాల్సిన పరిస్థితి ఎదురవుతుందని హోటళ్ళ యజమానులు వాపోతున్నారు. పరిస్థితులకు అనుగుణంగా కట్టెలకు కూడా డిమాండ్ బాగా పెరిగిపోవడంతో చాలా మంది హోటళ్ళ యజమానులు కట్టెలను కొనుగోలు చేస్తుండటంతో అవికూడా కరవు అవుతున్నాయి. ఏది ఏమైనా మంచిర్యాల పట్టణంలో చిన్న, పెద్ద హోటళ్ళ యజమానులకు గ్యాస్ కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని వేచి చూస్తున్నారు.

# భూ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** భూ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న అన్నారు. 56వ ప్రపంచ ధరిత్రి దినోత్సవంను పురస్కరించుకొని భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అవర్ పవర్ అవర్ ప్లానెట్ 2026 థీమ్‌తో ఘనంగా విద్యార్థులకు రకరకాల కార్యక్రమాలు, వివిధ పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యము వలన గ్లోబల్ వార్మింగ్ పెరిగి భూమి వేడెక్కుతుందని, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ వలన వాతావరణ మార్పులకు కారణమవుతుందని భూ కాలుష్యం వలన మానవజాతికి మున్ముందు ముప్పు పెరుగుతుందని వీటన్నింటినీ నివారించడానికి పునరుద్ధరించబడే వనరులను ఎక్కువగా వినియోగించాలని, చెట్లను పెంచాలని, భూ కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని తెలియజేసారు. ధరిత్రీ దినోత్సవం గురించి విద్యార్థినులకు అవగాహన కలిగించుటకు సేవ్ ఎర్త్ సేవ్ ఎనర్జీ అంశంపై వ్యాస రచన పోటీలు, చిత్రలేఖన పోటీలు, నినాదాల పోటీలు, పదజాల పోటీలు, పద్య రచన, నాటిక ప్రదర్శన, పాటల పోటీలు, నృత్య ప్రదర్శనలు, విత్తన బంతుల తయారీ, బట్ట సంచుల పంపిణీ, మానవహారం ,చెట్లు నాటడం, ర్యాలీ, ప్రకృతి ప్రతిజ్ఞ వంటి వినూత్న పోటీలు, కార్యక్రమాలను నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. భూ రక్షణ అందరి బాధ్యత అని చిన్నతనం నుండి ప్రకృతి పట్ల ప్రేమను కలిగి ఉన్నచో మున్ముందు భూమిని కాపాడుకోగలుగుతారని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మోతే స్వప్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎకో ఫ్రెండ్లీ ఉపాధ్యాయురాలు కె.లక్ష్మి , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

మండల విద్యాధికారి రాజయ్య

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలను చదివించి వాటి పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల విద్యాధికారి రాజయ్య అన్నారు బుధవారం సుల్తానాబాద్ మండలంలోని చిన్నబొంకూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రాజయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని నిష్ణాతులైన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని వీరిని ఆదరించి ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ అబ్బోజు బ్రహ్మచారి సునీత పాలుగొని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం అన్నివిధాల సహకరిస్తామని,పాఠశాలలో అంకిత భావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కిషన్ సేవలను కొనియాడారు.పాఠశాల వార్షికోత్సవంలో గ్రామంలోని చెరుకు రామ్ రెడ్డి, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు సుచేత,ఈ పాఠశాలలో పనిచేస్తున్న స్తున్న ఉపాధ్యాయుడు సుధాకర్ , అబ్బోజు సతీష్ పాఠశాలలకు విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటక ప్రదర్శన మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆకుల కిషన్, శ్రీధర్ కుమార్,స్వప్న కుమారి, పరమేష్ పాల్గొన్నారు. తల్లిదండ్రులు, గ్రామ రాజకీయ ప్రముఖులు యువత పాల్గొని వార్షికోత్సవం విజయవంతం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

సర్పంచ్ రాజేశం



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు సకల సౌకర్యాలు ఉంటాయని సర్పంచ్ గడ్డం రాజేశం అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పేరెంట్స్ మీటింగ్ సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గడ్డం రాజేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచి, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాపరమైన పురోగతిని, వారి హాజరును, ప్రవర్తనను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం సర్పంచ్ గడ్డం రాజేశం మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యార్థుల అవసరాల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సర్పంచ్‌తో చర్చించారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను సర్పంచ్ చేతుల మీదుగా తల్లిదండ్రులకు అందజేశారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమానికి సర్పంచ్ రాజేశం,ఉపసర్పంచ్ జన్నే శ్రీవాణి ప్రవీణ్ తోపాటు వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత సిఆర్పీలు బాలసాని వెంకటేశం, కుంబాల సుధాకర్,సుందరగిరి శ్రీనివాస్,తిప్పని తిరుపతి, ఎం ఆర్ సి సిబ్బంది శ్రవణ్, సంపత్ పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ, అంబలి పంపిణీ

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని సిరిపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా వాల్గొండా సర్పంచ్ తోపారపు వసంత కూలీలకు అంబలి తయారుచేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాల్గొండా తండా సర్పంచ్ ధరంసోత్ సురేందర్, సిర్పూర్ ఉప సర్పంచ్ నాగార్జున్, ఇరు గ్రామాల నాయకులు పెంట శ్రీనివాస్, శాఖా పురపు కిరణ్, రవి, జమాల్, శ్రీధర్,తదితరులు ఉన్నారు.

## మున్నూరు కాపు కళ్యాణ మంటపం ప్రారంభించిన ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడలో నూతనంగా నిర్మించిన మున్నూరు కాపు కళ్యాణ మండపాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ కు సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, "కులం అంటే బలం, బలగం" అని పేర్కొన్నారు. ఈ మండప నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అలాగే ఈ కళ్యాణ మండపం నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మున్నూరు కాపు ఐక్యతకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్,సత్రం అధ్యక్షులు కోయినేని బాలయ్య, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యతో పాటు సంఘం సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థుల కోసం సామాజిక బాధ్యత

### పాఠశాలకు రంగులు వేయించిన కాంగ్రెస్ నాయకుడు




**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెల్కల జితేందర్ యాదవ్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిపై తనకున్న మక్కువను చాటుకున్నారు.పోతారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తరగతి గదులు వెలవెలబోయి ఉండటాన్ని గమనించిన ఆయన,తన సొంత నిధులతో పాఠశాల గదులన్నింటికీ ఉచితంగా వైట్ వాష్ (సున్నం)వేయించారు. తరగతి గదులతో పాటు మూత్ర శాలలు, పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయించి, కొత్తగా సున్నం వేయించడం వల్ల పాఠశాల సరికొత్త రూపును సంతరించుకుంది.ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడంలో విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడంలో జితేందర్ యాదవ్ చూపుతున్న చొరవను గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యా కమిటీ సభ్యులు అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు మెరుగైన వసతులు ఉండాలన్నదే తన ఆకాంక్ష అని,రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని పేర్కొన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో గతంలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ పాఠశాలకు సైన్స్ బోర్డు, 20 కంపాక్స్ బాక్సులు ఉచితంగా విద్యార్థులకు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపక బృందంతో పాటు గ్రామ సర్పంచ్ చరణ్ ఆధ్వర్యంలో వీరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సత్తయ్య, సర్పంచ్ ఊట్ల చరణ్,పాఠశాల చైర్మన్ పద్మ,ఉపాధ్యాయురాలు వీణ ఉన్నారు.

## వలస కార్మికుల బాలిక మృతి చెందడం బాధాకరం

### బాలిక కుటుంబానికి ఇటుక బట్టీ యాజమాన్యం 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ఇటుక బట్టీ వద్ద అమాయక బాలిక దివ్య బేహారపై వీధి కుక్కలు దాడి చేసి చంపిన ఘటన తీవ్ర విషాదకరమని, వెంటనే ఇటుక బట్టి యజమాని బాధిత కుటుంబానికి 50 లక్షలు పరిహారం చెల్లించాలని, బాధిత కుటుంబానికి చట్టపరమైన హక్కు కల్పించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేద వలస కార్మికుల భద్రత పట్ల యాజమాన్యాలు, ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి మరో దారుణ ఉదాహరణ అని, గతంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులపై హత్యలు, అత్యాచారాలు, వారిపై దాడుల ఘటనలు ఎన్నో చోటుచేసుకున్న సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలు శూన్యమని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా వీధికుక్కల దాడిలో చిన్నారులు, ప్రజలు తీవ్ర గాయలపాలై ఇబ్బందులు పడుతున్న పాలకులు,సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వ్యవస్థ లోపం వల్లే ఒక అమాయక బాలిక ప్రాణం కోల్పోయిందని అందుకే ఇటుక బట్టీ యాజమాన్యం, ప్రభుత్వం ఎక్స్ గ్రేషియో తో పాటు చట్టపరమైన హక్కు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్మిక చట్టాలు ఎన్ని ఉన్నా అవి ఉన్నవారికి చుట్టాలుగా మారాయని, ఇప్పటికైనా కార్మికులకు ఇటుక బట్టీలలో తగిన సౌకర్యాలు కల్పించి, వారి పనికి తగిన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన పై తక్షణమే కేసు నమోదు చేసి సంబంధిత ఇటుక బట్టి యజమానిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పులిపాక రవీందర్, కే.రాజు, కాంపల్లి అంజయ్య, భూపెల్లి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మరోసారి మోసం చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి**

**ప్రజాపక్షం/ముత్తారం :** అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూసిన రైతు బంధు పథకంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి రైతులను మోసం చేశారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు.బుధవారం ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల గడిచినా ఒకే ఒకసారి పెట్టుబడి సాయం అందించి మొండిచేయి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచిందన్నారు. ప్రస్తుతం రైతు బంధు ఇస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరిపల్లిలో ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి కేవలం ఒక్క ఎకరానికి ఇవ్వడం సిగ్గు చేటన్నారు. రైతులందరిని మభ్య పెట్టేందుకు సభ ఏర్పాటు చేశారని,నమ్మిన రైతులను నట్టేట ముంచాడని మండిపడ్డారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకున్నాడని, వ్యవసాయ సీజన్ కు ముందే పూర్తి స్థాయిలో రైతుబంధు ఇచ్చిన ఘనత కెసిఆర్ కె దక్కిందన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం వరి పంట కులాల కోతలు పూర్తయ్యే సమయంలో రైతుబంధు ఇవ్వడం, అది కూడా రైతులకు పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. రైతులు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీరును మండల ప్రజలు గమనించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఈత రానివారు బావులు, చెరువులు వద్దకు ఒంటరిగా వెళ్లొద్దు

### ఈత సరదా విషాదంగా మారొద్దు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఈత రానివారు బావులు, చెరువులు, కాలువల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే హెచ్చరించారు. ఈతను నేర్చుకునే వారు తప్పనిసరిగా తల్లిదండ్రుల సమక్షంలోనే నేర్చుకోవాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు,యువకులు ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువల వద్దకు వెళ్లే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత సరదా విషాదంగా మారకూడదని పేర్కొన్నారు. ఏదైనా అనుకోని సంఘటనలు చోటుచేసుకుంటే పిల్లల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు.

**మైనర్లకు వాహనాలు ఇవ్వకండి..**

జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచడం జరిగినదని తల్లిదండ్రుల, మైనర్లకు వాహనం ఇవ్వకూడదని,వాహనం ఇచ్చినచో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,దానితో వారికి మరియు ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగటం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్ కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## కరీంనగర్‌లో బిఆర్ఎస్ సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జస్టిస్ పిసి ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ కరీంనగర్‌లో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. నగరంలోని తెలంగాణ చౌక్‌లో టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా ఏర్పాటు చేసిన పిసి ఘోష్ నివేదిక అంతా తప్పుల తడకగా భావించి తొలి సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తుందనే భావనతోనే రెండున్నరేళ్లుగా కాళేశ్వరం ప్రాజెక్టును పట్టించుకుని రేవంత్ రెడ్డి రిపేరింగ్ పేరిట హడావుడి చేశారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, తదితరులున్నారు.

## ఐవివై నరేన్ క్రికెట్ అకాడమీ టీషర్ట్, హ్యాట్ లాంచ్



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** కరీంనగర్ సీతారాంపూర్‌లోని ఐవివై సిబిఎస్ఈ విద్యాసంస్థలో నరేన్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపును ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో బాగంగా విద్యార్థులకు క్రికెట్ శిక్షణతో పాటు టీ షర్ట్, హ్యాట్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకుడు పసుల మహేష్, ముఖ్య అతిథిగా హాజరైన సీతారాంపూర్ కార్పోరేటర్ గుమ్మడి రాజు, క్రికెట్ కోచ్ నరేన్‌లు హాజరై మాట్లాడారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యాల నుంచి ప్రొఫెషనల్ స్థాయి వరకు శిక్షణ అందిస్తామని, ఈ సమ్మర్ క్యాంపు ద్వారా క్రీడా ప్రతిభను వెలికితీసే ప్రయత్నం జరుగుతుందని వారు తెలిపారు. వేసవి సెలవులను ఆనందంగా గడపడంతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడే నైపుణ్యాలను నేర్చుకుంటారన్నారు. ఇందులో చెస్ కోచ్ అనూప్, బాస్కెట్‌బాల్ కోచ్ జీవన్, వ్యాయామ ఉపాధ్యాయులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



**ప్రజాపక్షం/ వేములవాడ :** వేములవాడ అర్బన్ మండలం మారుపాక చంద్రగిరి, సంకెపెల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు దైత కుమార్, ఖమ్మం గణేష్, కత్తి కనకయ్య, విద్యాసాగర్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, మరియు ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దళారుల చేతుల్లో నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించారు.మీరు వెంట నారాయణ ,లక్ష్మి రెడ్డి ,నారాయణరెడ్డి ,తది తరులున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం /కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలకు బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కూలీల శ్రమను గౌరవిస్తూ వేసవి కాలంలో శీతల పానీయాల పంపిణీ చేయడం గ్రామ పంచాయతీ ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భంగా సర్పంచ్ గంగవ్వ మాట్లాడుతూ "ఉపాధి హామీ కూలీలు గ్రామ అభివృద్ధికి వెన్నెముకలుగా నిలుస్తున్నారు. వారి ఆరోగ్యం, సౌకర్యం పట్ల పంచాయతీ ఎల్లప్పుడూ శ్రద్ధ వహిస్తుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు రాజ్ కుమార్,కార్యదర్శి శరత్ చంద్ర,వార్డు సభ్యులు చెల్ల వెంకటి,ఈజిఎస్ క్లస్టర్ ఇంచార్జీ శ్రీనివాస్, కోమీరే తిరుపతి,గుండు అఖిల్ ,ప్రవీన్,తది తరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారమే కో-ఆప్షన్ ఎన్నికలు

### రాజకీయ కక్షలతో ఆరోపణలు



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** పట్టణంలో బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కోఆప్షన్ ఎన్నికల ప్రత్యేక సమావేశ ఎజెండాపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారణమైనవని స్పష్టం చేశారు.వ్యక్తిగత,రాజకీయ కక్షలతో కొందరు ఈ ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు. తెలంగాణ మున్సిపల్ యాక్ట్–2019 చాప్టర్–2, సెక్షన్ 23(1)(b) ప్రకారం మున్సిపల్ ఎజెండా రూపొందించే పూర్తి అధికారాలు చైర్‌పర్సన్‌కే ఉంటాయని తెలిపారు. అలాగే, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లోని కాలమ్ నెంబర్–4 ప్రకారం సమావేశాలు నిర్వహించే అధికారం కూడా చైర్‌పర్సన్‌కే ఉన్నట్లు స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. ఈ అంశంపై సరైన అవగాహన లేక కొందరు అనవసర ఆరోపణలు చేస్తూ రాద్ధాంతం సృష్టిస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు కూడా అసత్యమని ఖండించారు.పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్లతో కలిసి పట్టణ అభివృద్ధిపై నిరంతరం చర్చిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో చైర్మన్‌పై ఆరోపణలు చేయడం తగదని, ప్రజలు ఈ విషయాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు.కోఆప్షన్ ఎన్నికలు వాయిదా పడతాయని జరుగుతున్న తప్పుడు ప్రచారం తప్పని, చట్ట ప్రకారమే ఎన్నికలు యథావిధిగా జరుగుతాయని వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, రెబస్ మహేష్, గుడికందుల అజయ్, మాసుల ప్రవీణ్, మానుకొండ నరేష్, ముఖిమ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి



**ప్రజాపక్షం/ధర్మపురి :** వరిధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్ సూచించారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ రాందేని మొగిలి,ధర్మపురి ఏఎంసి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లతో కలిసి దినేష్ ప్రారంభించారు.ఐకెపి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని దినేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, రాయపట్నం ఉప సర్పంచ్ చిలుక రామన్న,కాంగ్రేస్ పార్టీ ధర్మపురి మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్,నాయకులు గటికె కమలాకర్,తనుగుల తిరుపతి,ముక్కెర అంజి,ప్రశాంత్ ,రైతులు పాల్గొన్నారు.

## పెద్ద జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్న ఆలయం లో వచ్చే నెల మే 11 నుండి 13 వరకు మూడు రోజుల పాటు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి తో కలసి బుధ వారం పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అంజన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని ఆలయ ఈఓ అంజనారెడ్డి ని కోరినట్లు తెలిపారు.అనంతరం ఈఓ తో కలిసి అన్నదాన సత్రం, కల్యాణ కట్ట, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు ,వీరి వెంట స్థానిక సిఐ నీలం రవి,ఎసై నరేష్,ఇంచార్జి డీఈ రఘునందన్ ,ఏ ఈ ఓ హరిహర నాథ్,సుపేరెండేంట్ లు సునీల్ చంద్రశేఖర్, స్థానాచారి కపిందర్,ఉపప్రధాన అర్చక చిరంజీవి స్వామి లు ఉన్నారు.

## ఘనంగా నృసింహ నవరాత్రోత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ధర్మపురి :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో బుధవారం నరసింహ నవరాత్రోత్సవములు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో తొలిరోజు ఉదయం 5.30 గంటలకు దేవాలయాలలోని అర్చకులు మంగళ వాయిద్యాలతో గోదావరి నదికి వెళ్లి గోదావరిలో పూజలు నిర్వహించి బిందె తీర్థం ఆలయానికి తీసుకువచ్చారు.అనంతరం స్వస్తి పుణ్యాహావచనం, ఋత్విక్వరణం, కలశ స్థాపన,శ్రీ స్వామివారికి పంచోపనిషత్తులతో అభిషేకం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం 5 గంటలకు వేదోక్తముగా సహస్ర కలశస్థాపన,నవగ్రహ,యోగినివాస్తు,క్షేత్రపాలక స్థాపనలు,అర్చనాది ఆరాధన, నిత్యహోమము,నిత్య కళ్యాణము కార్యక్రమము వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్,ఆలయ కమిటి మాజీ చైర్మన్ జక్కు రవీందర్, ఉప ప్రధాన అర్చకులు నేరేళ్ల శ్రీనివాసచార్యులు,నంబి శ్రీనివాసచార్యులు,సీహెచ్ రమణయ్య, నంబి నరసింహ మూర్తి,సూపరింటెండెంట్ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,భక్తులు పాల్గొన్నారు.

## ఖర్గే దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/ధర్మపురి :** తమిళనాడు లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే భారత ప్రధాని నరేంద్ర మోడీని ఉగ్రవాదిగా పేర్కొంటూ చేసిన వాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ధర్మపురి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గాంధీ కూడలి వద్ద ఖర్గే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలనే కుటిల ఆలోచనలతో కాంగ్రేస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని మోదీని టెర్రరిస్ట్ గా పేర్కొనడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు.ప్రపంచ శాంతి దూతగా ప్రపంచ దేశాలు మోదీని కీర్తిస్తూ వుంటే కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు ఖర్గే చేసిన వాఖ్యలు తీవ్ర ఆక్షేపనీయమన్నారు. ప్రధానమంత్రి మోడీ నే కాకుండా యావత్ దేశ ప్రజలందరినీ అవమానించేలా చేసిన వ్యాఖ్యల్ని ఖర్గే వెంటనే బేషరతుగా వెనక్కి తీసుకుని మోడీతోపాటు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టి.సత్యనారాయణ, ఎస్.మాధవ్,టి.శ్రీనివాస్,సూరజ్,మధుసూదన్,రాకేష్,రాజు,శివ సాయి,నాగులు,పవన్,రంజిత్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/జమ్మికుంట :** పాత మార్కెట్ ఆవరణలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పాలకవర్గ సభ్యులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యమును గ్రామాల్లల్లో తక్కువ ధరలకు అమ్మి నష్టపోకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు గ్రేడ్ A రకానికి ధర 2,389/ కు అమ్ముకోవాలని. రైతులకు సూచించారు రైతులు దళాలు నమ్మి మోసపోవద్దని, నేరుగా మార్కెట్ యార్డ్ కి వచ్చి ధాన్యమును విక్రయించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులకు సూచనలిస్తూ రైతులకు బార్థాన్ సంచులు, సుతీలు, అందుబాటులో ఉంచుతూ కాంటాలు తొందరగా అయ్యే విధముగా చూసుకోవాలి. ఆకాల వర్షం వచ్చినప్పుడు రైతులకు టార్పలిన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. తేమ సాకుతో మిల్లుల వద్ద కోతలు, తరుగు పేరుతో వేధిస్తే వెంటనే మా దృష్టికి తీసుకవస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కమిటి సబ్యులు, శ్రీపతి రెడ్డి, సూర్య, రాజేశ్వర్ రావు, సదానందం, దీక్షిత్, తిరుపతి, శ్రీనివాస్, రషిద్, సునీల్, శ్యాం కుమార్, మార్కెట్ సిబ్బంది, అడ్తిదారులు, ఖరీదుదారులు, హమాలీ దాడువాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నాగంపేటలో విజయగిరి హిందూ సమ్మేళనం




**ప్రజాపక్షం/జమ్మికుంట :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జమ్మికుంట ఖండ ఆధ్వర్యంలో విజయగిరి ఉప మండలంలో హిందూ ధర్మ సమ్మేళనం నాగం పేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వామీజీ ఎస్వీ వెంకటాచార్యులు, వివేకానంద కేంద్ర కార్యకర్త గుండా సుధా శ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని హిందూ ధర్మం, హిందూ కుటుంబాల సంస్కృతి సంప్రదాయాలు గురించి వివరిస్తూ శ్రీరామ జయరామ జయ జయ రామ, రామలక్ష్మి జానకి జై బోలో హనుమాన్‌కి అని నినాదాలు చేస్తూ గ్రామంలో మారుమోగుతూ అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దూరి జగదీశ్వర్, నరసింహారెడ్డి, సర్పంచ్ కప్పల పోశెట్టి, తోడేటి శ్రీనివాస్, బాపూరావు, కెవిడే కుమార్ స్వామి ఉప సర్పంచ్ వెంగళ సుమలత లింగమూర్తి మరియు ఆర్ఎస్ఎస్ కండ కార్యవా దాసరి రవీందర్, అవును తిరుపతి, పాకల రవీందర్ రెడ్డి, పొన్నగంటి రవికుమార్, దయ్యాల ప్రభాకర్, కామ ప్రశాంత్, అనేకమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భర్తీపూర్ పాఠశాలలో బడిబాట



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్ గ్రామములో బుధవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుగులోత్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బండారి మధు హాజరై మాట్లాడారు. మాస్ అడ్మిషన్ క్యాంపెయిన్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందుతున్నాయని తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్టూడెంట్ కిట్, ఉదయం అల్పాహారం అందిస్తామని ఎంఈఓ మధు పేర్కొన్నారు.అనంతరం ఉపాధ్యాయుడు రాకేష్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగం అమృత, ఉపసర్పంచ్ బింకర్ అఖిలేష్,ఉపాధ్యాయులు వేణుగోపాల్,సంపత్,మానస,తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని ప్రతీ గ్రామపంచాయతీకి సంబందించిన కల్యాణలక్ష్మి పథకం లబ్దిదారులకు మంజూరైన చెక్కులను నేడు గురువారం మద్యాహ్నం 2.30 గం.లకు జుక్కల్ ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒక ప్రకటన ద్వారా తెలిపాయి. మండలకేంద్రంలోని వీక్లీ మార్కెట్ కార్యాలయంలో ఈ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని, లబ్దిదారులు ఈ విషయాన్ని గమనించి హాజరు కావాలని కాంగ్రెస్ శ్రేణులు ప్రకటనలో పేర్కొన్నాయి.

## చిన్నకొడప్‌గల్‌లో నూతనంగా బోరుమోటార్ ఏర్పాటు

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామంలో ప్రజలకు తాగు నీటి సమస్య ఉందని గుర్తించిన సర్పంచు రెడ్డి కిరణ్‌కుమార్, ఉపసర్పంచు మంగలి సాయినాథ్‌లు గ్రామంలో నూతనంగా మోటార్‌ను ఏర్పాటు చేయించారు. నూతన బోరుమోటార్ ఏర్పాటుతో గ్రామంలో తాగునీటి సమస్య తీరిందని తెలిపారు.గ్రామస్థులు సర్పంచు, ఉపసర్పంచులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు చింతలి సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ సొసైటీ చైర్మెన్ నాగిరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం చలివేంద్రం ఏర్పాటు

ప్రిన్సిపల్ కె. శ్రీదేవి వెల్లడి

**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** డిగ్రీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అధ్యాపకుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని బుధవారం చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు కిషోర్ కుమార్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఈ చొరవ తీసుకున్నట్లు ప్రిన్సిపల్ కె. శ్రీదేవి తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు కళాశాల సిబ్బంది కలిసి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. లక్ష్మీ నరసింహం, అకాడమిక్ కోఆర్డినేటర్ డి. జనార్ధన్, అధ్యాపకులు డాక్టర్ ఇ. శారద, కృష్ణవేణి, రోజ్ మేరీ, బి. వెంకటేశం, మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నరేందర్ రెడ్డి, కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ సిహెచ్. సత్యనారాయణ పాల్గొన్నారు.

**మందమర్రి:** వేసవి ఎండల దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మందమర్రి రూరల్ ఆటో స్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మామిడిగట్టు సర్పంచ్ సుంకరి దివ్య సతీష్ తన తండ్రి కీర్తిశేషులు సుంకరి రంగన్న జ్ఞాపకార్థం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. పట్టణానికి వచ్చే ప్రయాణికులు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని వారు సూచించారు. దుర్గం సుధాకర్, అల్లి మల్లేష్, నల్లూరి మల్లేష్, మహేష్, రాజన్న, సత్తన్న, శ్యామ్, నర్సింగ్, నైతం శ్రీనివాస్, సాగర్, బాలు, శ్రీనివాస్, రామారావు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కుట్టుమిషన్లు

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** జిల్లాలో అర్హులైన మహిళలు కుట్టుమిషన్ల కోసం ధరఖాస్తులు చేసుకుంటే వారందరికి కుట్టుమిషన్లు అందజేయడం జరిగిందని, ఇంకా అర్హత కలిగి కుట్టుమిషన్లు రానివారు ధరఖాస్తులు చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టుమిషన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. రుణం పొందిన సంఘాల మహిళలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మళ్ళీ రుణం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వ్యాపారాలతో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన 15 రోజుల శిక్షణ కార్యక్రమం అందించిన శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని కలెక్టర్ కోరారు.

# మంగి పటేల్‌గూడలో ఉచిత వైద్య శిబిరం

సర్పంచ్ వినోద్ వెల్లడి



**ప్రజాపక్షం/తిర్యాణి:** కొమురం భీం జిల్లా తిర్యాణి మండలం మంగి పటేల్‌గూడలో మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ శిబిరంలో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని, ప్రతి ఇంటికి వైద్య సేవలు చేరేలా తరచూ ఇలాంటి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్ ప్రకాశ్ చారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజనులకు వైద్య సేవలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. దూర ప్రాంతాల ప్రజలకు ఇలాంటి ఉచిత శిబిరాలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ శిబిరంలో రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య బృందం సభ్యులు ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత సూచనలు అందిస్తూ ఆరోగ్య అవగాహన కల్పించారు. బి. వేణు, సంధ్యా రెడ్డి, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ దేవరాజ్, తిర్యాణి మేనేజర్ శ్రీకాంత్, ఎఫ్ఎస్ఏ వినోద్, సిఈ పితాంబర్ పాల్గొన్నారు.

# గుండెపెల్లిలో వాటర్ ట్యాంక్ మెట్లు ధ్వంసం



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్:** మండలంలోని గుండెపెల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ మెట్లు రెండేళ్లుగా ధ్వంసమై ఉండటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెట్లు లేకపోవడం వల్ల ట్యాంక్‌ను శుభ్రం చేయడం సాధ్యం కాక నీటిలో పురుగులు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు కలుషితం కావడంతో అనారోగ్యం పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మిషన్ భగీరథ సిబ్బందిని వివరణ కోరగా మెట్లు లేని కారణంగా తాము ట్యాంక్ పైకి ఎక్కి శుభ్రం చేయలేకపోతున్నామని సమాధానం ఇచ్చారు. సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వాటర్ ట్యాంక్ మెట్లకు మరమ్మతులు చేయించి శుద్ధమైన తాగునీరు అందించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సంగమేశ్వర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

సర్పంచ్ మాడవి చిత్రరేక వెల్లడి

**ప్రజాపక్షం/తిర్యాణి :** మండలంలోని పార్డ గ్రామ పంచాయతీ పరిధిలో గల సంగమేశ్వర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మాడవి చిత్రరేక ప్రారంభించారు. బుధవారం ఈ పనులకు ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉప సర్పంచ్ మెస్రం నేతాజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం కూసుంబ్ రావు, వార్డు సభ్యులు బిర్షవ్, జంగు, మంజుల, లవీరితో పాటు గ్రామస్తులు మాడవి మహదు, శ్యాంరావు, తుకారాం, సురేష్, పైక్కు, గణేష్, బొజ్జురావు, ఆత్రం రాజు, మాడవి సీతారాం, పంచాయతీ కార్యదర్శి బొజ్జురావు తదితరులు పాల్గొన్నారు.



## బాడీ ఫ్రీజర్ వితరణ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని రామన్నపేట్ గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు బాడీ ఫ్రీజర్‌ను గ్రామపంచాయతీకి వితరణ చేశారు. బాడీ ఫ్రీజర్‌ను పంచాయతీ పాలకవర్గ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ యూత్ అధ్యక్షులకు శాలువతో సత్కరించి మాట్లాడారు. మా గ్రామంలో బాడీఫ్రీజర్ లేక కొన్ని కొన్ని టైంలో చాలా ఇబ్బందికి పడ్డామని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గ తరపున గ్రామప్రజల తరపున గ్రామసర్పంచ్ ఫ్రెండ్స్ యూత్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## మూగజీవాల దాహార్తికి శాశ్వత పరిష్కారం



**ప్రజాపక్షం/నేరడిగొండ:** భానుడి భగభగలకు అటవీ ప్రాంతంలోని నీటి వనరులు అడుగంటిపోవడంతో మూగజీవాలు దాహంతో అల్లాడుతున్నాయి. ముఖ్యంగా పీచరా, రాంపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో పశువులకు తాగునీరు దొరకని పరిస్థితి నెలకొంది. పశువులు నీటి కోసం ఎండిపోయిన తొట్టెల వద్ద పడుతున్న ఇబ్బందులను గమనించిన పీచరా సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్ తక్షణమే స్పందించారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న, పాడైపోయిన నీటి తొట్టెలను శుభ్రం చేయించి, పడిపోయిన గోడలకు మరమ్మత్తులు చేయించారు. తొట్టెల్లో నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టి మూగజీవాల దాహార్తిని తీర్చారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఆయా గ్రామాల ప్రజలు, పాడి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ వేసవిలో పశువులకు నీటి ఎద్దడి కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యమని సర్పంచ్ పేర్కొన్నారు.

## అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ



**ప్రజాపక్షం/ తలమడుగు:** తలమడుగు, తాంసి మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, సూపర్ వైజర్లకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల విద్య, పౌష్టికాహారం పంపిణీలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. అంగన్‌వాడీలు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకుంటూ తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఇదే సమయంలో అంగన్‌వాడీ టీచర్లకు గతంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తలమడుగు, తాంసి మండలాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు తమ తమ గ్రామాల్లో గల సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. నిజాంసాగర్ మండలకేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు హెచ్‌పీవీ టీకాలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాలలో గల 14 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో శుక్రవారం నుండి రోజుకొక సబ్ సెంటర్ వారీగా హెచ్‌పీవీ టీకాలు వేయడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్‌కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం బంజపల్లి సబ్ సెంటర్ పరిధిలో టీకాలు వేయడం జరుగుతందని, బంజపల్లి సబ్ సెంటర్ కింద నిజాంసాగర్, మాగి, గోర్గల్ గ్రామాల బాలికలకు, మిగతా 8 సబ్ సెంటర్లకు తేదీలు నిర్ణయించి ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతీ బాలిక తల్లితండ్రులు బాలికల ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్‌తో పీహెచ్‌సీకి హాజరుకావాలని కోరారు.

## చలివేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/బాల్కొండః** మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సభ్యులు కుంట శేఖర్, కార్యదర్శి గుండా దేవేందర్, కారోబార్ వేణుగోపాల్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు రంజిత్, సంజీవ్‌రెడ్డి, లింబారెడ్డి, రమణ, చిన్నయ్య పాల్గొన్నారు.

## స్కూల్ తనిఖీ



**ప్రజాపక్షం/బాల్కొండ :** మండల కేంద్రంలో మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్‌ను మండల ప్రత్యేకాధికారి రాకేష్ బుధవారం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీఓ గంగామోహన్, ప్రిన్సిపాల్ చం దన, పంచాయతీ కార్యదర్శి మోహన్ ఉన్నారు.

## మక్కలు కొనుగోలు చేయండి

**ప్రజాపక్షం / నందిపేట్ :** మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాలు రోడ్లపైన కుప్ప లు పేరుకుపోయి వడగండ్ల వానలు అకాల వర్షాల ముప్పు గురించి భయపడుతు ఉంటే రైస్ మిల్లర్లు వరి ధాన్యం కొనుగోలును మంద గించే కుటిల ప్రయత్నం చేస్తుంటే ప్రభుత్వం చేతులెత్తేసి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని రైతులు అంటున్నారు. నూత్‌పల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## మూడు రోజుల్లో దొడ్డు రకం ధాన్యాన్ని కొంటాం

### రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ రొక్కం మురళీ

**ప్రజాపక్షం/మోర్తాడ్:** వరి కొనుగోలు కేంద్రాల ద్వారా మూడు రోజుల్లో దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర విత్తనాభివృద్ధి డైరెక్టర్ రొక్కం మురళి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను ఈ దొడ్డు బియ్యం విషయమై సహకార అభివృద్ధి ఛైర్మన్ మానాలా మోహన్ రెడ్డితో మాట్లాడానని తెలిపారు.కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల అభివృద్ధి కోసమే ఉంటుందని ఇందుకు సహకరించిన మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి సునీల్ కుమార్ కు రొక్కం మురళి కృతజ్ఞతలు తెలిపారు.

## భూమి పరిరక్షణకు విద్యార్థుల అవగాహన ర్యాలీ

### సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా వెల్లడి

**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** భూమి పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తెలిపారు. అంతర్జాతీయ మదర్ ఎర్త్ డే సందర్భంగా బుధవారం కాగజ్ నగర్‌లో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగింది. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, సైక్లింగ్ ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రద్ధ శుక్లా మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి నీటిని సంరక్షించాలని సూచించారు. చిన్నపాటి మార్పులే భవిష్యత్తులో పెద్ద ఫలితాలను ఇస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పర్యావరణ పరి



రక్షణ నినాదాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్, ఫైనాన్స్ అధికారి జాడి దేవాజీ, తహసీల్దార్ మధుకర్, మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ నరసింహా పాల్గొన్నారు. వీరితో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ జనార్ధన్, ఉపాధ్యాయులు మమ్మద్ షాబీర్, సూత్రాల వేణు, శ్యామ్ రావు, త్రివేణి, వైర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోచంపల్లికి పూర్వ ప్రాథమిక పాఠశాల మంజూరు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** నూతనంగా ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాల వేల్పూర్ మండలంలోని పోచంపల్లికి ఆట వస్తువులతో పాటు బల్లలు, కుర్చీలు ప్రభుత్వం పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ రేణుక మాట్లాడుతూ మండలంలో పూర్వ ప్రాథమిక పాఠశాలలు రెండే ఉన్నాయని అందులో పోచంపల్లి ఒకటి ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ వనితరాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామానికి పూర్వ ప్రాథమిక పాఠశాల రావటం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింబాగిరి స్వామి, ఉపాధ్యాయులు స్రవంతి,



మహేందర్, వార్డు, వీడీసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిదాం.. భూమిని కాపాడుదాం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ధర్మోరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 99రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ ధర్మోర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రోజు రఘునందన చారి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భూమిని కాపాడుదాం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం, పచ్చదనం పెంచుదాం వంటి నినాదాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్ల పెంపకం చేపట్టడం నీటి వనరులను సంరక్షించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో



భాగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే భూమి సంరక్షణ సాధ్యమవుతుందని, పర్యావరణ హిత చర్యలను నిరంతరం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ కార్యదర్శి అరుణ్, కారోబారి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోషకాహారం అవసరం : సిడిపిఓ భార్గవి



**ప్రజాపక్షం/ముప్కాల్ :** మండలకేంద్రంలో పోషణ పక్షం కోసం ప్రాజెక్టు లెవల్ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులకు పోషకాహారం ప్రాధాన్యత తలలకు వివరించారు. 5 సంవత్సరాలలోపు వయస్సులో అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుంది కావున ఈ వయస్సు పిల్లలకు పోషకాహారంఅత్యంత అవసరమని సీడీపీఓ తెలిపారు. కార్యక్రమంలో ముప్కాల్, నాగంపేట్ సర్పంచ్‌లు, ఎంపీఓ, ఎపియం, సూపర్‌వైజర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, తల్లులు ప్రాజెక్టులోని అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## నల్లమట్టి టిప్పర్లు సీజ్ చేసిన తహసీల్దార్



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట మండలంలోని శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్న టిప్పర్లను మండల తహసీల్దార్ సీజ్ చేశారు. వాటిని మండల కార్యాలయం ముందుంచారు. కొందరు ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టారీతిగా తవ్వకాలు జరుపుతున్నారు. అందుకే టిప్పర్‌లను సీజ్ చేసినట్టు తహసీల్దార్ శేఖర్ రెడ్డి చెప్పారు. చాలా మంది కాంట్రాక్టర్‌లు అనుమతి పొందాలని ఆయన చెప్పారు.

# ఎడపల్లిలో త్వరలో మేకల సంత ప్రారంభం

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన డిఎల్‌పిఒ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో మేకల సంత ఏర్పాటుకు ముహూర్తం ఖరారవుతోంది. గత కొంతకాలంగా స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నట్లుగా, మండల కేంద్రంలో మేకల సంత నిర్వహణకు అడుగులు పడుతున్నాయి. పది రోజుల క్రితం స్థానికులు జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించిన వినతి పత్రంపై సానుకూల స్పందన లభించింది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, డిఎల్‌పిఓ ఎడపల్లిలోని అంగడి బజార్‌ను క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. సంత నిర్వహణకు కావాల్సిన స్థలం, ఇతర వసతులపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎడపల్లిలోని అంగడి బజార్ మేకల సంతకు అత్యంత అనువైన ప్రదేశమని ప్రాథమికంగా నిర్ధారించారు. సంత ప్రారంభమైతే ఇక్కడికి వచ్చే వ్యాపారులకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం కల్పించడం, ఎండ నుంచి రక్షణ కోసం షెడ్లు ఏర్పాటు చేయడం, రాత్రి వేళలో ఇబ్బంది లేకుండా విద్యుత్



దీపాలు అమర్చడం వంటి కనీస వసతులను తక్షణమే సమకూర్చాలని సంబంధిత పంచాయతీ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో మేకల సంత అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల గ్రామాల గొర్రెల, మేకల పెంపకందారులకు ఎంతో మేలు చేకూరనుందని, సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే విక్రయించుకోవచ్చని, నేరుగా వ్యాపారులతో లావాదేవీలు జరపడం వల్ల రైతులకు లాభదాయకమైన ధర లభించే అవకాశం ఉందని ఆయన అన్నారు. మేకల సంత ఏర్పాటుకు స్థలం అనుకూలంగా ఉందని, దీనిపై పూర్తి స్థాయి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి సమర్పిస్తామని, ఉన్నతాధికారుల నుంచి అధికారిక ఉత్తర్వులు రాగానే సంతను ప్రారంభిస్తామని డిఎల్‌పిఓ పేర్కొన్నారు. త్వరలోనే అధికారికంగా సంత ప్రారంభం అయ్యే అవకాశం ఉందని స్థానిక సర్పంచ్ కందగట్ల రాంచందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నాగరాజు గౌడ్, స్థానిక జీపీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాల పంపిణీ

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వేసవికాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హనుమకొండ శరత్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది విధి నిర్వహణలో ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి, శరత్ కంటి హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి

**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు ండలం బొద్దుగొండ శివారు మల్లన్న గూడెం గ్రామానికి చెందిన పుల్సం ఎల్లమ్మ (48) వడదెబ్బకు గురై మృతి చెందిన విషాద సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళ్లే తీవ్ర ఎండలం కారణంగా అస్వస్థతకు గురైన ఎల్లమ్మకు వాంతులు కావడంతో ఆమే కుమారుడు పేల్సం సురేష్ కుమార్తె శ్రీలత కలిసి వెంటనే గూడూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లున్న సమయంలో మార్గమధ్యలో ఎల్లమ్మకు తల నిరత్తరం కళ్లుతిరుగుతున్నట్లు లక్షణాలు కనిపించడంతోవెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అం ది ంచారు. అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకోని తరలించారు. అయితే అసుపత్రి లో చేర్చిన కొద్ది సేపటికే వైద్యులు ఎల్లమ్మ మరణి ంచినట్లు ధృవీకరించారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**మహదేవపూర్ మండలం పల్గుల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మహిళ ఉపాధ్యక్షురాలు మేకల పద్మ మరియు మహిళా నాయకురాల్లు లావణ్య, స్వప్న, దుర్గక్క, నాయకులు పానెం రాకేష్, పసుల సమ్మరాజు, పానెం రాజయ్యలు మంథని పట్టణంలోని రాజగృహలో బుధవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానిక కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.

## పోషణపక్వాడ కార్యక్రమం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**మహాదేవపూర్ మండలం పల్గుల గ్రామంలోని అంగన్ వాడి2 కేంద్రం లో బుధవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్పందన ఆధ్వర్యంలో పోషణపక్వాడ్ మరియు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ స్పందన మాట్లాడుతూ, ప్రతి గర్భిణి స్త్రీలు, బాలింతలు, పిల్లలు పోషకాహారాలతో కూడిన ఆహారం తీసుకోవాలని అన్నారు. రక్తహీనత రాకుండా సమతుల్య ఆహారంతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. అంగన్ వాడి కేంద్రంలో ఆటపాటలతో చిన్నారులు సందడి చేసారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గారె విజయలక్ష్మి, ఉప సర్పంచ్ ఒద్ది చంద్రయ్య, అంగన్ వాడి టీచర్ ఉమా మహేశ్వరి, స్థానికులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం



**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం రాత్రి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్పల్లికి చెందిన సత్యానంద మహర్షి ఆశ్రమం గురూజీ శ్రీ శ్రీ శ్రీ విశోఖ తీర్థ స్వామీజీ హాజరై మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిది అని అన్నారు. భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మ గొప్పదనం ప్రపంచానికే తెలిసిందన్నారు. ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలియదన్నారు. ప్రపంచం బాగుండాలని, అన్ని దేశాలు బాగుండాలని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్వామీజీ గుర్తు చేశారు. అంతకు ముందు స్వామీజీని రామాలయం వద్ద నుండి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ స్టేజి వద్దకు తీసుకువచ్చారు. అనంతరం స్వామీజీ గోమాతకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ్ గంటా తిరుమల్, గ్రామ సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు, అడ్వకేట్ బద్దం గంగాధర్ రెడ్డి,వీరపట్నం హిందూ సమ్మేళన సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,పుర ప్రముఖులు, పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్,దమ్మన్నపేట గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం ,మెదడు అభివృద్ధికి సమతుల్య పోషకాహారం అత్యంత అవసరమని తెలిపారు .పిల్లల బరువు ఎత్తు పరిశీలించి లోప పోషణ పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు .పిల్లల బరువు ,ఎత్తు పరిశీలించి లోప పోషణ తీవ్ర లోప భూషణ సమస్యలను గుర్తించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.పిల్లల ఆరోగ్యం మెదడు ఎదుగుదలలో పోషకాహారం కీలకమని పేర్కొన్నారు.సమతుల్య ఆహారం వివిధ రకాల పోషకాలు కలిగిన ఆహారం తరచూ నీరు పాలు పండ్ల రసాలు ఇవ్వడం ద్వారా పిల్లల శక్తి స్థాయిలు మెరుగుపడి ఎదుగుదలకు దోహదం చేస్తాయని వివరించారు.06 సంవత్సరాల ,పిల్లలకు బొమ్మలు తయారీ ఆటలు వంటి స్వేచ్ఛాయుత శారీరక ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందని తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు.అనంతరం అంగన్వాడి టీచర్ సైన్ల రజిత మాట్లాడుతూ వేసవిలో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ తగలకుండా గర్భిణీ స్త్రీలు బాలింతలు తగు జాగ్రత్త తీసుకోవాల్సిందిగా కోరారు .ఆకుకూరలు కూరగాయలు పండ్లు పండ్ల రసాలు ఎక్కువ తీసుకోవాలని సూచించారు .అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి ,సైండ్ల రజిత,ఆయమ్మ లక్ష్మి ,గర్భిణీలు ,పిల్లలు,తల్లులు ,బాలింతలు,పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి ఆవిర్భావ సభకు వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

### 25న మేడ్చల్‌లో భారీ సభకు పిలుపు



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** 22ఈ నెల 25న తెలంగాణ జాగృతి కొత్త రాజకీయ శక్తిగా ఆవిర్భవించనున్న నేపథ్యంలో, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో ఆవిర్భావ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాగృతి నాయకులు మాట్లాడుతూ అమరుల ఆశయాలు, ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా కవిత నాయకత్వంలో కొత్త రాజకీయ శక్తి రూపుదిద్దుకుంటోందని తెలిపారు.ఈ నెల 25న మేడ్చల్‌లో నిర్వహించనున్న ఆవిర్భావ సభకు నియోజకవర్గంలోని ప్రజలు, యువకులు, మహిళలు, మేధావులు, కళాకారులు, కవులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేడిచెల్మెల నాని, పుల్ల జగన్ గౌడ్ (సర్పంచ్, జగ్గసాగర్), పోతారపు రమేష్, సుజాత, కొండ యుగంధర్, కొలిచెల్మెల లత, ప్రీతి, ఏశాల రమేష్, మున్నా,వికాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు





**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంతో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సర్పంచ్ మల్లారపు జ్యోత్సఅరుణ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్‌తో కలిసి ప్రారంభించగా, వన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ తడ గొండ సాయిలు, శాంతినగర్ గ్రామంలో మాలోత్ పుష్పలత లక్పతి నాయక్ స్థానిక నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను వినియోగించుకోవాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**ప్రజాపక్షం/కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంతోపాటు చెప్యల ,రామకిష్టపూర్ గ్రామాలలో ఐకెపి, ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏం.ఆర్.ఓ నరేష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, నేరెళ్ల మహేష్ ,నాయకులు కొడిమ్యాల మాజీ ప్యాక్స్ చైర్మెన్ మేనేని రాజనార్సింగా రావు, గుడి మల్లికార్జున్ రెడ్డి,అజయ్ రెడ్డి ,గుడి రమణ రెడ్డి ,వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బొమ్మెన ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



**ప్రజాపక్షం /కథలాపూర్ :** మండలంలోని బొమ్మెన ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం సుధాకర్ , ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి , ప్రధానోపాధ్యాయులు అంబటి రవి , రమేష్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మధు కుమార్ , శివ సాయి హాస్పిటల్ డాక్టర్ భోగ శ్రీలత ,మేడిపల్లి మండలం ఎంఈఓ లక్ష్మీ నర్సయ్య , కథలాపూర్ మాజీ ఎంఈఓ ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు రాజయ్య , గంగాధర్ , శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్వర్ , విజయ్ , శ్రీధర్ , వి.డి.సి సభ్యులు, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇస్తూ, విద్యార్థులు చదువులోను, సాంస్కృతిక కార్యక్రమాల్లోను రాణించాలని ఆకాంక్షించారు.

## మల్యాల మారుతి ఆధ్వర్యంలో ఖర్గే దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం /కథలాపూర్ :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఖర్గే ప్రధాని మోదీని ఉద్దేశించి రాజకీయ ఉగ్రవాది అని వ్యాఖ్యానించారని ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడంపై కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా స్పందిస్తు దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం మల్లికార్జున్ ఖర్గే డౌన్. డౌన్..కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు.బిజెపి మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని,దీనికి ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్,ఉపాధ్యక్షులు జిల్లా సత్యం,బీజేవైఎం మండల అధ్యక్షులు ఆరే శివ,తెడ్డు మహేష్,కాసోజీ ప్రతాప్,కల్లెడ ప్రసాద్, లకావత్ రాజేందర్,నవీన్, రాజం,రాంనాయక్,రాజేందర్,రాజేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండో పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పీఆర్సీ గడువు పొడగించకుండా, వెంటనే నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా శాఖ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్మాణం చేస్తున్న సంఘం భవన్ శంకుస్థాపన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అద్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు పోరుబాట పట్టారని, ప్రభుత్వం విజ్ఞతతో వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఆకుల శ్రీనివాసరావు, జయప్రకాశ్, శ్రీనివాస్, రవీందర్, రాజు, కుమార్, పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన కౌన్సిలర్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, రిటైర్డ్ ఎంఈవో మేకల రవి కుమార్ తల్లి యాదమ్మ అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె భౌతిక కాయాన్ని వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, సీపీఎం సీనియర్ నాయకులు దస్తగిర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రభాకర్, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ నబీ సాబ్ స్మారక అవార్డుకు ఎంపికైన మంగళంపల్లి రాజు



**ప్రజాపక్షం/జనగామటౌన్:** జిల్లాలోని ప్రముఖ కవులు, కళాకారులు కలిసి ఏర్పాటుచేసిన కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇచ్చే ప్రతిష్టాత్మక అబ్దుల్ నబీ సాబ్ స్మారక వార్డును ఈ ఏడాది యువ నాయకుడు, సామాజిక కార్యకర్త మంగళంపల్లి రాజుకు ప్రకటించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది మహ్మద్ సాధిక్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారుల ఐక్యవేధిక కార్యాలయంలో కల్నల్ డా. బిక్షపతి చేతుల మీదుగా రాజుకు అవార్డు అందించడం జరిగింది. వారి వెంట కవులు, కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు, ప్రజాగాయకుడు జి కృష్ణ, సోమేశ్వరచారి, నరసింహచారి, సదానందం, సాయి, మనోజ్‌కుమార్, లక్ష్మణ్, తదితరులున్నారు.

## ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన విప్లవకారుడు లెనిన్

### దోపిడీ నివారణకు ప్రత్యామ్నాయం మార్క్సిజమే: పెద్దారపు రమేష్

**ప్రజాపక్షం/ వరంగల్:** ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన మహా విప్లవకారుడు వ్లాదిమీర్ లెనిన్ అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. దోపిడి, అసమానతలకు ప్రత్యామ్నాయం మార్క్సిజమేనని, కార్యకర్తలు ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. లెనిన్ 156వ జయంతి సందర్భంగా వరంగల్ ఓంకార్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ బోల్షెవిక్ పార్టీ స్థాపనతో 1917లో రష్యాలో సామ్యవాద వ్యవస్థను అమలు చేసి శ్రామిక వర్గానికి దిశానిర్దేశం చేసిన నాయకుడు లెనిన్ అని అన్నారు. అతని స్ఫూర్తితోనే చైనా, క్యూబా, వియత్నాం వంటి దేశాల్లో వామపక్ష ఉద్యమాలు బలపడినట్లు తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణం కోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని, దోపిడి పాలనలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు హర్షణీయం

**ప్రజాపక్షం/ వరంగల్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థలకు కావలసిన చేనేత ఉత్పత్తులను టెస్కో ద్వారానే సేకరించాలని రాష్ట్ర హైకోర్టు తీర్పునివ్వడం పట్ల తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల విద్యార్థులకు దుస్తుల సరఫరా కోసం జారీ చేసిన ఈ టెండర్ నోటిఫికేషన్ వలన చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వస్తుందని దీనిని రద్దు చేయాలని ప్రభుత్వ శాఖలకు కావలసిన అన్ని రకాల చేనేత ఉత్పత్తులు తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (టెస్కో) ద్వారానే కొనుగోలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా చేనేతన్నలు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో వరంగల్ వీరాంజనేయ హ్యాండ్లూమ్ వీవర్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటీ ప్రభుత్వము 2024లో విడుదల చేసిన జీవో కు విరుద్ధంగా టెండర్లు పిలవడంపై వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ టెండర్ చట్ట విరుద్ధమని తీర్పునివ్వడం స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంస్థలకు కావలసిన కార్పెట్స్ , బెడ్ షీట్స్ , టవల్స్, దుస్తులు టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలని హైకోర్టు ఆదేశించడం నేతన్నలకు ఊరట కలిగిస్తున్నదన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఇప్పటికైనా చేనేత వ్యతిరేక విధానాలను విడనాడాలని చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడడానికి పరిశ్రమ పరిరక్షణకు చేయూతను అందించాలన్నారు. చేనేత సహకార సంఘాల రుణాలన్నింటిని మాఫీచేసి తిరిగి రుణ సౌకర్యం కలిగించాలని కార్మికులకు చేతినిండ పని కలిగించడం, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్ల అమలుతోపాటు వారి సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టాలని, ఎన్నికల ముందు నేతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

### మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రతీ ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. మండలంలోని మడిపెల్లి గ్రామంలో బుధవారం అరీవ్ అలీవ్ మన ఊరు మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సుమారు 200మంది గ్రామస్తులతో కలిసి జిల్లా ఎస్పీ శబరీష్ హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం రోడ్డు భద్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన 15 సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. గ్రామ భద్రతను పెంపొందించడంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్ రామలింగం, దాతలను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ కవచమని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించడంలో హెల్మెట్ వినియోగం ఎంతో అవసరమన్నారు.



గ్రామాల్లో గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం సమాజాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి వినియోగం, రవాణా చేస్తున్నట్లు సమాచారం అందించిన వారికి రూ.ఐదువేల నగదు బహుమతి అందజేస్తామని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యతను పూర్తిగా కాపాడుతామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ మడిపెల్లి గ్రామాన్ని సురక్షిత, ఆరోగ్యకర్త, మత్తు మందుల రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమన్నారు. గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్న పోలీసు సిబ్బందిని ఎస్పీ డాక్టర్ శబరిష్ అభినందించారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** అంతర్జాతీయ మేడే కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, ఏఐటీయూసీ మండల నాయకులు బంధు మహేందర్ అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనం ఆవరణలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి, మహేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. కాంట్రాక్టర్లు కార్మికుల పైన పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. అంతర్జాతీయ కార్మిక మేడే దినోత్సవ వేడుకలను తొర్రూరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించి రాంజీపేరు పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, సూరబోయిన వీరన్న, బొల్లు శ్రీను, దాసరి కృష్ణమూర్తి, మంగళపల్లి యాకయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్...వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సీతారాంపురం స్టేజీ సమీపంలో అర్థరాత్రి ఆగి ఉన్న లారీ కిందకి పల్సర్ బైక్‌తో వెళ్తున్న వ్యక్తి వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ముత్యం మహేష్ అనే వ్యక్తి యాదాద్రి జిల్లా బ్రహ్మణపల్లికి చెందిన కానిస్టేబుల్ అని తెలిపారు. తన సొంత ఊరు బ్రహ్మణపల్లికి తన బైక్‌పై వెళ్తుండగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుని సోదరుడు గోపాల్ పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు.

## ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఆర్‌టిసిసంస్థను ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలోని ఆర్‌టిసి డిపోలో జెఎసిఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మెకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన తీర్మాణం ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. డిపోలో యూనియన్లను పునరుద్ధరించాలని, 2021 నుంచి 2025 వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తే ఉద్యమాలు తీవ్రతరం అవుతుందన్నారు. సంస్థలో యూనియన్‌లను పునరుద్ధరించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని, కార్మికులకు ఆర్థికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో కార్మికులుపాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని లయన్స్‌క్లబ్ ఎలెక్టెడ్ ఫస్ట్ గవర్నర్ పుట్ట హరికృష్ణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో తిమ్మాపురం స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రపంచ భూ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్కూల్ విద్యార్థులకు ఇంకుడు గుంత ఏర్పాటుచేసుకునేలా గ్రామ ప్రజలకు లయన్స్‌క్లబ్ ద్వారా ఇంకుడు గుంతలు ఏ విధంగా నిర్మించుకోవాలో కరపత్రాలు పిల్లలకు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు వితరణ చేయడం జరిగింది. స్కూల్ విద్యార్థులకు తిమ్మాపురం గ్రామ వార్డు మెంబర్ నోట్‌బుక్స్‌ను కోడిమాల సురేష్ సహాయంతో అందించడం జరిగింది. అదేవిధంగా స్థానిక అలియాబాద్ శివారులో ప్రభుత్వం నడిపిస్తున్న ఐకేపీ సెంటర్ వద్ద లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శి, సభ్యుల సహాయంతో చలివేంద్రం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జఫర్‌గడ్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్ , తిమ్మాపురం సర్పంచ్ పులి సమ్మయ్య, హిమ్మత్ నగర్ హైస్కూల్ హెచ్‌ఎం మంగు జయప్రకాశ్, హెచ్‌ఎం రమణ, ఉపాధ్యాయులు జ్యోతి, క్లబ్ ప్రతినిధులు నరేష్, శ్రీధర్‌జ పీఆర్‌వో బోనగిరి శ్రవణ్‌కుమార్, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## కొడవటూర్ పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో కీలకమని, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ వస్తువులను వితరణ చేయడం అభినందనీయమని బచ్చన్నపేట ఎంఈవో వెంకటరెడ్డి, కొడవటూర్ సర్పంచ్ నీల కవిత మురళి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొడవటూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో దాత బత్తుల ఉపేందర్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు. పాఠశాల హెచ్‌ఎం నరసింహ స్వామి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాలలోని విద్యార్థులందరికీ వాటర్ బాటిల్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, కిషన్, అంకుషావలి, రఘుమూర్తి, సిద్దులు, శ్యామల, రాధిక, తార, తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ నిర్మాత, మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ 157వ జయంతి వేడుకలను నల్ల నరసింహులు విగ్రహం వద్ద లెనిన్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ సృష్టికర్త కామ్రేడ్ చారు మజుందార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అనంతోజు రజిత, కళింగరాజు, శ్రీనివాస్, రాజు, కార్తీక్, సారయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.